

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

07 ఆగస్టు 2025 పేజీలు : 08


## పీ4 పథకంతో గిరిజన కాలనీలకు కొత్త రూపు తెస్తాం



- సీఎస్ఆర్ నిధులన్నీ కాలుష్యాన్ని భరిస్తున్న సర్వేపల్లి ప్రజలకే ఖర్చు చేయాలి
- ముత్తుకూరులోని గొల్లవీధి గిరిజన కాలనీని సందర్శించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ముత్తుకూరులోని గొల్లవీధి గిరిజన కాలనీని బుధవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తుకూరు పంచాయతీ అభివృద్ధి బాధ్యత చేపట్టిన అదానీ కష్ణపట్నం పోర్టు రూ.7.15 కోట్లతో పనులు చేయనుందన్నారు. రూ.2.50 కోట్లతో శ్మశానం అభివృద్ధి, రూ.2.65 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచనున్నారని తెలిపారు. రూ.2 కోట్లతో 435 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయనున్నారని, జిల్లాపరిషత్ హైస్కూలును రూ.7 కోట్లతో సుందరంగా తీర్చిదిద్దేందుకు బీపీసీఎల్ కంపెనీకి ప్రతిపాదన పెట్టామన్నారు. సెంబ్ కార్ప్ కంపెనీ రూ.1.95 కోట్లతో సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలను అందించిందని, పొదలకూరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. డయాలసిస్ సెంటర్‌లో ప్రభుత్వం 5 బెడ్లు ఏర్పాటు చేస్తే మరో 3 బెడ్లను ఎస్ఈఐఎల్ కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 మినరల్ వాటర్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తోందన్నారు. గిరిజన కాలనీలను కంపెనీలు దత్తత తీసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టామని, ఏ కంపెనీ అయినా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోనే సీఎస్ఆర్ నిధులు ఖర్చుపెట్టాలని

-మిగతా 2లో


నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము

జొన్నవాడ (యజ్ఞవాటిక) క్షేత్రము, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.



శ్రావణమాస మహోత్సవ ఆహ్వానము

తేది 25-7-2025 శుక్రవారము నుండి
తేది 23-8-2025 శనివారం వరకు

తేది 08-8-2025 మూడవ శుక్రవారము ఉ॥ 10.00లకు సామూహిక వరలక్ష్మి వ్రతం
తేది 15-8-2025 నాలుగవ శుక్రవారము ఉ॥ 10.00లకు లక్ష కుంకుమార్చన
తేది 22-8-2025 ఐదవ శుక్రవారము ఉ॥ 10.00లకు లక్ష కుంకుమార్చన
తేది 12-8-2025 మూడవ మంగళవారము ఉ॥ 10.00లకు కాత్యాయని వ్రతం
తేది 19-8-2025 నాలుగవ మంగళవారము ఉ॥ 10.00లకు కాత్యాయని వ్రతం



గౌ॥శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు, రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు
గౌ॥శ్రీ పొంగూరు నారాయణ గారు, రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు
గౌ॥శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు
గౌ॥శ్రీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు, కోవూరు శాసనసభ్యులు

అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి
సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి


## అనుమతులను అతిక్రమిస్తే నిర్మాణాలను తొలగిస్తాం



- జేమ్స్ గార్డెన్‌లో మూడు భవనాల కూల్చివేత
- కమిషనర్ నందన్

02 పేజీలో

## విద్యార్థినీల పట్ల లైంగికదాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీఐ గంగాధరరావు




నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంటూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

డా॥ వి. కరుణాకర్
గవర్నమెంట్ హోమియో మెడికల్ ఆఫీసర్, ఇనమడుగు

కరుణశ్రీ హోమియో క్లినిక్
బృందావనం, పడుగుపాడు.


## పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు

- 65 లక్షల వ్యయంతో క్యాంటీన్ నిర్మాణం
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

-మిగతా 3లో



## ప్రభుత్వ పాఠశాలలు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మాత్రమే

- ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ టిడిపి ప్రభుత్వానికి మాత్రమే పరిమితం
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుంది
- కూటమి ప్రభుత్వ విధానాలతో పూర్తిగా 'లా అండ్ ఆర్డర్' భ్రష్టు పట్టాయి
- సామాన్యుడు బయట తిరగాలంటే వారు టిడిపికి ఓటు వేసిన వారై ఉండాలి
- టీడీపీ కార్యకర్తలకే ప్రభుత్వం రుణాలు కేటాయిస్తున్న పరిస్థితి
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ఆరోపణ




వివరాలు 3లో

ప్రభుత్వ పాఠశాలలు టిడిపి కుటుంబ సభ్యులకే పరిమితం చేశారని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు.

# విద్యార్థినీలు లైంగినదాడులపట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థినిలు లైంగిక దాడులు, లైంగికవేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ జి.గంగాధరరావు సూచించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు, స్థానిక డిఎస్‌పి వేణుగోపాల్ పర్యవేక్షణలో బుధవారం స్థానిక బిఎస్‌ఆర్ జూనియర్ కాలేజిలో విద్యార్థినిలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళారక్షణ, సైబర్‌నేరాలు, మహిళలపట్ల లైంగికవేధింపులు తదితరాల గురించి అవగాహన కల్పించేందుకు ఈసదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సిఐ గంగాధర్ మాట్లాడుతూ.. ఇటీవల లైంగికదాడులు అధికమయ్యాయని, అందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రతిఘటించాలన్నారు. కాలేజిలవద్ద సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగాడుతున్నా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా విద్యార్థినిలు గమనించాలని, వెంటనే కాలేజి ప్రిన్సిపాల్‌కు, పోలీసులకు సమాచారమివ్వాలని ఆయన సూచించారు. ఎవరైనా యువకులు అఘాయిత్యాలకు పాల్పడే పరిస్థితిని పసిగట్టి వెంటనే అప్రమత్తమై సమాచారమిస్తే వెంటనే స్పందించి సత్వర చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. సమాచారమిచ్చేందుకు ప్రత్యేక యాప్ కూడా రూపొందించామని, అందరూ తమ ఫోన్‌లలో ఈ యాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజి విద్యార్థినిలు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా ఎస్సీ, ఎస్టీలకు డ్రిప్ ఇరిగేషన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డ్రిప్ ఇరిగేషన్ ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగాను, జనరల్ కేటగిరి రైతులకు 90శాతం రాయితీలో ప్రభుత్వం అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఎన్.కవిత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా స్ప్రింక్లర్ ఇరిగేషన్ను మాత్రం ప్రతి రైతుకు 50శాతం రాయితీలో అందించడం జరుగుతుందని తెలియజేశారు. అందువలన కావలసిన రైతులు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించవలసిందిగా ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

### అనుమతులను అతిక్రమిస్తే..

# నిర్మాణాలను తొలగిస్తాం

● జేమ్స్ గార్డెన్‌లో మూడు భవనాల కూల్చివేత : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతులను అతి క్రమించి చేపట్టిన నిర్మాణాలను తప్పని సరిగా కూల్చి వేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి అదనంగా అంతస్తులను నిర్మించిన స్థానిక వెంకట రామాపురం, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని మూడు భవ నాలను కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది బుధవారం తొలగించారు. అనుమతులను అతిక్రమించి చేపట్టిన అనధికార నిర్మాణాల తొలగింపుకు గతంలోనే నోటీసులు జారీ చేసి డెమోలిషన్ ఆర్డర్స్ ను కూడా యజమానులకు అందజేశామని కమిషనర్ తెలిపారు. భవనాల యజమానులు కొంత గడువు కోరి స్వయంగా అనధికార నిర్మాణాలని తొలగించుకుంటామని ప్రకటించి, నిర్దేశించిన సమయానికి తొలగించకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అదనపు అంతస్తుల నిర్మాణాలు తొలగించే ప్రక్రియను చేపట్టామని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం మార్గ దర్శకాలలో భవన నిర్మాణ యజమానుల సౌలభ్యం దృష్ట్యా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకొని నిర్మా ణాలను చేపట్టాలని కమిషనర్ సూచించారు. అనధికార కట్టడాలు, అనుమతులు ఆక్రమించిన నిర్మాణాలను ఎట్టి పరిస్థితులను తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

# తల్లిపాల విశిష్టత పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాల పట్ల మహిళలు, ప్రధానంగా గర్భిణీలు, బాలింతలు తగిన అవగాహన పెంపొందించుకోవాలని, ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా బుధవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కరటంపాడు సచివాలయం పరిధిలోని సాతానుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులు, ర్యాలీలు, సీమంతం కార్యక్రమాల్లో ఆమె అతిథిగా పాల్గొన్నారు. అవగాహనా ర్యాలీలు నిర్వహించిన అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించిన పిదప అవగాహనా సదస్సులు నిర్వహించారు. సర్పంచ్ పూనుగుంట రేవతి అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా సిడిపివో సునీలత ప్రసంగిస్తూ ప్రతిఏటాలాగే ఈదపా కూడా జిల్లా ఐసిడిఎస్ పిడి హేనాసుజన్ ఆదేశాల మేరకు అందరికీ తల్లిపాల ప్రాధాన్యతను గురించి అవగాహన పెంపొందించేలా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను తమ ప్రాజెక్టు పరిధిలోని గ్రామగ్రామాన, వాడవాడలా నిర్వహిస్తున్నామన్నారు. బిడ్డపుట్టిన వెంటనే గంటలోపు తల్లి ముర్రుపాలను బిడ్డలకు ఇస్తే ఎంతో ప్రయోజనకరం, రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డలకు ఆరునెలల వరకు తల్లిపాలనే ఇస్తే అత్యంత శ్రేష్టం, ఆరోగ్యవంతమని సునీలత పేర్కొన్నారు. తల్లి గర్భిణీసమయంలో తగినంతగా పోషకవిలువల ఆహారం తీసుకుంటే బిడ్డలకు సమృద్ధిగా పాలు లభిస్తాయని పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివని కూడా ఆమె పేర్కొన్నారు. మహిళలందరూ తప్పకుండా తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి అవగాహన పెంపొందించుకోవాలని, తప్పకుండా పాటించాలని సునీలత కోరారు. తల్లిపాల ప్రాధాన్యత, ఆవశ్యకతలగురించి సూపర్‌వైజర్ కస్తూరి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి.నిర్మలాకుమారి, లావణ్య, సురేఖ, సామ్రాజ్యం, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పరిధిలో అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

● 4 కార్యకర్తలు, 16హెల్పర్ పోస్టులు ● దరఖాస్తులకు గడువు 26న : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నాలుగు అంగన్‌వాడీ కార్యకర్తలు, 16అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు బుధవారం స్థానిక సిడిపివో పి.సునీలత నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా ఐసిడిఎస్‌ప్రాజెక్టుడైరెక్టర్ హేనాసుజన్ ఆదేశాల మేరకు ఈనోటిఫికేషన్ విడుదల చేశామని సిడిపివో సునీలత పేర్కొన్నారు. ఈపోస్టుల ఖాళీల వివరాలు, రిజర్వేషన్ వివరాలను ఆమె తెలిపారు. ప్రాజెక్టు పరిదిలోని ఏఎస్‌పేట మండలం కాకర్లపాడులో అంగన్‌వాడీ కార్యకర్తపోస్టు ఒకటి ఖాళీగా ఉండగా పిహెచ్‌సి-ఓహుచ్‌లకు కేటాయించామన్నారు. ఏఎస్‌పేట మండలం పందిపాడులో ఒక అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఉండగా జనరల్‌గా కేటాయించామని, చేజర్ల మండలంలోని పాడేరులో అంగన్‌వాడీకార్యకర్త పోస్టు జనరల్‌గా, అదే మండలంలోని నాగులవెల్లటూరులో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు జనరల్‌గా కేటాయించామన్నారు. ప్రాజెక్టు పరిధిలో 16 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఉండగా ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళలో జనరల్, నాగులపాడులో జనరల్, జ్యోతినగర్‌లో ఎస్‌సి3, పేరారెడ్డిపల్లిలో బిసి-ఏ, ఆత్మకూరు పట్టణంలోని వందూరు గుంట-2లో జనరల్, మండలంలోని వాసిలి ఎస్‌టిలో ఎస్‌టిలకు, ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం-1లో బిసి-ఏ, హసనాపురంలో బిసి-బి, శ్రీకొలను-2లో ఎస్‌సి-2, అక్బరాబాదులో బీసీ-బి, సంగం మండలం వంగల్లుమెయిన్‌లో బిసి-ఏ, వీర్లగుడిపాడులో బిసి-ఏ, సంగంబండారుమిట్టలో జనరల్, తరుణవాయి జిసిలో ఎప్‌టి, మర్రిపాడు-2లో బిసి-డి, చేజర్ల మండలం గొల్లపల్లి-2లో బిసి-డిలకు కేటాయించామని, ఈఖాళీలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సునీలత కోరారు. అభ్యర్థులు మహిళలేనని, పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01-07-2025నాటికి 21సంవత్సరాలు నిండి 35సంవత్సరాలలోపు ఉండాలని, స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని, అవివాహితులు అనర్హులని, ఈ పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూల్‌ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందని సిడిపివో తెలిపారు. ఆయా పోస్టులకు ఆప్రాంతంలో అభ్యర్థులు ఆయా రిజర్వేషన్ మేరకు అర్హులు అని, దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. ఎస్‌సి, ఎస్టీ హ్యాబిటేషన్‌లోని పోస్టులకు ఎస్‌సి, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. ఎస్‌సి,ఎస్టీ హ్యాబిటేషన్ లోని పోస్టులకు పదవతరగతి పాస్ అయిన వారు ఎవరూ లేనియెడల తదుపరి తరగతులవారు (8వతరగతివరకు) అర్హులన్నారు. 21-35మధ్య వయసుగలవారు లేనియెడల 10సంవత్సరాలు నిండినవారు అర్హులని, అప్పర్ ఏజ్ నందు మినహాయింపు లేదని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకుల పోస్టులకు అర్హులైనవారు ఈనెల 5వ తేదీనుండి 26వతేదీ సాయంత్రం 5గంటలలోపు ఆత్మకూరులోని ఐసిడిఎస్ సిడిపివో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సునీలత కోరారు.

### పీ4 పథకంతో గిరిజన కాలనీలకు

# కొత్త రూపు తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశామన్నారు. వైసీపీ పాలనలో పేదల ఇళ్లను అగమ్యగోచరంగా మార్చారని, ధనార్జనే ధ్యేయంగా ఆ ఇళ్లను ఎటూ కాకుండా చేశారని విమర్శించారు. ప్రజలు రెండుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే.. వారి బతుకుల్ని కుప్పకూల్చేశాడన్నారు. ఏనాడూ సీఎస్‌ఆర్ నిధుల కోసం ప్రయత్నం చేసిన పాపాన లేదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూముల రికార్డుల మార్చేయడం, సహజ వనరులను దోచేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అదృష్టవశాత్తు సర్వేపల్లి నియోజకవర్గంలో మంచి అధికారుల టీం అందుబాటులో ఉందని, ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలు టిడిపి కార్యకర్తల కుటుంబాలకు మాత్రమే

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ఆరోపణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు టిడిపి కుటుంబ సభ్యులకే పరిమితం చేశారని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నెల్లూరు సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పరిమితం అయ్యాయని విమర్శించారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ రుణాల అర్హత జాబితా ఎమ్మెల్యే, మంత్రుల కార్యాలయాల నుండి వచ్చిన జాబితాకే రుణాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జాఫర్ సాహెబ్ కెనాల్ స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టులో కూడా టిడిపి కార్యకర్తలకే షాపులు కేటాయిస్తు తెలుగుదేశం పార్టీ పక్షపాత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. చివరికి కాంట్రాక్ట్ పనులు కూడా టిడిపి నేతలు చెప్పిన వారికే కట్టబెడుతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. వీఆర్ మునిసిపల్ స్కూల్లో తెలుగుదేశం పార్టీ నేతల పిల్లలకే సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు సిఫారసు చేసిన వారికే వీఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయిస్తూ మంత్రి నారాయణ ప్రజల పట్ల పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక పార్టీ కార్యకర్తల పిల్లలకు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో సీట్లు కేటాయించడమనేది బహుశ దేశ చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. ఇలా మొత్తం 1063 మంది టిడిపి కార్యకర్తల పిల్లలకు విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్లు కేటాయించడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితులు గమనించినట్లయితే వీఆర్‌సి మునిసిపల్ స్కూల్ పరిధికి సంబంధించిన ఏరియాలో నివాసం ఉంటున్న పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించాలన్న విషయం ప్రభుత్వ నిబంధనల్లో ఉందన్నారు. మంత్రి నారాయణ నిబంధనలను ఉల్లంఘించి వీఆర్సీలో తమ కార్యకర్తల పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించుకున్నారని ఆరోపించారు. ఇలా టిడిపి కార్యకర్తల పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించి అక్కడ స్థానికులు అడ్మిషన్ల కోసం వస్తే నో అడ్మిషన్ బోర్డు పెట్టి వెనక్కి పంపారన్నారు. సచివాలయాలు, పోలింగ్ బూతుల వారీగా, డేటా తెప్పించుకుని 264 మంది టిడిపి నేతలు సిఫారసు చేసిన వారికే మంత్రి నారాయణ వీఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వ పాఠశాలలో పార్టీ పరంగా మాత్రమే అడ్మిషన్లు కేటాయించే పరిస్థితి ఎక్కడ లేదన్నారు. ప్రత్యక్షంగా ఒక పేద విద్యార్థికి సీటు కేటాయించమని టీచర్స్ ఎమ్మెల్సీగా తాను సిఫారసు చేస్తే నారాయణ టీంతో మాట్లాడుకోవాలని ప్రిన్సిపల్ చెప్పడం సోచనీయమన్నారు. ఇలా మంత్రి నారాయణ విఆర్ మున్సిపల్ స్కూల్లో పేద విద్యార్థులకు సీట్లు కేటాయించారా అంటే అది కూడా లేదన్నారు. కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న కొంతమంది పిల్లలు శ్రీ చైతన్య స్కూల్ నుంచి 32 మంది, రత్నం స్కూల్ నుంచి 28 మంది నారాయణ స్కూల్ నుంచి 26 మంది ఇలా కార్పొరేట్ స్కూల్స్ లో చదువుతున్న 669 మందికి విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్లు కేటాయించారన్నారు. ఇక్కడ పేద పిల్లలు ఎక్కడ ఉన్నారో మంత్రి నారాయణ చెప్పాలన్నారు. అలాగే నెల్లూరులో పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 418 మంది విద్యార్థులను తీసుకొచ్చి వారికి అడ్మిషన్లు ఇచ్చారన్నారు. నెల్లూరు చుట్టూ ఉన్న ప్రభుత్వ స్కూళ్ళను నిర్వీర్యం చేసే దిశగా మంత్రి నారాయణ ఇలాంటి పోకడలు అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ విఆర్ మున్సిపల్ స్కూల్లో పేద విద్యార్థులకు సీట్లు కేటాయించదల్చుకుంటే ఆ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు సీట్లు కేటాయించి ఉంటే అందరం సంతోషించే వాళ్ళమన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వ పాఠశాలల ను అద్భుతంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రభుత్వ స్కూల్‌ను అభివృద్ధి చేయడం అంటే పెయింటింగులు వేయడం, గ్రౌండ్ ఏర్పాటు చేసుకోవడం కాదన్నారు. పిల్లలకు స్కూల్స్‌లో క్వాలిటీ టీచింగ్‌ను అందుబాటులోకి తీసుకురావడమే నిజమైన అభివృద్ధి అన్నారు. వీఆర్‌సి స్కూల్లో 80 మంది స్టాఫ్ అవసరం ఉంటే డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఒక్క వేకెంట్ కూడా చూపించుకోలేదన్నారు. నెల్లూరు నగరంలో మొత్తంగా 22 హై స్కూల్స్, 53 ప్రైమరీ స్కూల్స్ ఉంటే ప్రైమరీ స్కూల్స్‌లో 93 మంది టీచర్లు, హైస్కూల్లో 102 మంది టీచర్ల కొరత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 117 కూడా రద్దుచేసి విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. వీఆర్ మునిసిపల్ స్కూల్లో 15 కోట్ల రూపాయలు సీస్సార్ ఫండ్‌తో అభివృద్ధి చేశామని చెబుతున్న నారాయణ.. గత వైసిపి ప్రభుత్వంలో విద్యార్థుల కోసం తీసుకొచ్చిన వస్తువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ఓ సిస్టం, ట్యాప్స్ మరమ్మత్తులకు నోచుకోక విద్యార్థులకు సరిగ్గా మంచినీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. 1500 రూపాయలు వెచ్చించినట్లయితే.. స్కూళ్లలో ఆర్వో సిస్టం మెరుగుపడుతుందన్న విషయాన్ని మంత్రి నారాయణ మరిచారని ఎద్దేవా చేశారు. వీఆర్ మున్సిపల్ స్కూల్లో 80 మంది టీచర్లు కావలసి ఉండగా 6 మందిని డిప్యూటేషన్ మీద 5 మంది క్లస్టర్ ఇన్చార్జిలను 26 మంది ఎస్‌జిటి సిబ్బందిని సచివాలయాల నుంచి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ ప్రాతిపదికన సచివాలయాల నుంచి సిబ్బందిని నియమించుకున్నారో తెలియజేయలేదన్నారు. వారిని భవిష్యత్తులో టీచర్లుగా కొనసాగిస్తారా.. ఈ అకాడమిక్ ఇయర్ వరకే వారు కొనసాగుతారా.. అనే స్పష్టత కోరవడిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మంత్రి నారాయణ మున్సిపల్ జూనియర్ కాలేజ్ తీసుకొచ్చి అందులో 18 మంది నారాయణ స్టాఫ్ ను వినియోగించారు. ఆయన ఓడిపోగానే ఆ స్టాఫ్‌ని వెనక్కి తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో 45,975 స్కూల్లో నాడు-నేడు పనులు చేపట్టి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఐఎఫ్‌పి ప్యానల్ బోర్డ్స్, ఆర్ఓ మంచినీటి సిస్టం, విద్యార్థుల కోసం ట్యాబ్స్ పీఏఎల్ ల్యాబ్స్, డ్యూయల్ డెస్కులు, కలర్ ఫుల్ పెయింటింగ్స్‌తో అన్ని వసతులు సమకూర్చామని తెలిపారు. అయితే ఇప్పుడు మంత్రి నారాయణ చేస్తున్నది స్కూళ్ళ అభివృద్ధి కాదని విధ్వంసమేనన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో బి వి ఎస్ మున్సిపల్ స్కూల్లో అద్భుతమైన షటిల్ కోర్టు విద్యార్థులకు పాఠశాలల్లో వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీఆర్ మున్సిపల్ స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న మిడ్ డే మీల్స్ దారుణంగా ఉందన్నారు. వీఆర్ మున్సిపల్ స్కూల్‌కు యుడైస్ కోడ్ కేటాయించకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న మెనూ అమలు కావడం లేదన్నారు. ఇలా మంత్రి నారాయణ విఆర్ మున్సిపల్ స్కూల్ విషయంలో ఎన్నో పొరపాట్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విఆర్సి మున్సిపల్ స్కూల్‌కు పర్మిషన్లు ఏవిధంగా కేటాయించారన్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌కు లెటర్ రాస్తే.. దాన్ని మున్సిపల్ కమిషనర్ రాజకీయం చేసి పొలిటికల్ లీడర్ చేత ప్రెస్ మీట్ పెట్టి నన్ను తిట్టిస్తున్నారన్నారు. వీఆర్ మున్సిపల్ స్కూల్ విషయంలో కమిషనర్‌కు లెటర్ రాయడం నేను చేసిన తప్పు.. టీచర్స్ ఎమ్మెల్సీగా వాటి గురించి తెలుసుకునే హక్కు తనకు లేదా.. ప్రభుత్వం చెప్పాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆధీనంలో ఉన్న విఆర్ స్కూల్‌ను ఆగమేఘాల మీద కలెక్టర్ మున్సిపల్ శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం శోచనీయమన్నారు. వీఆర్సీని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా జాయింట్ కలెక్టర్ తన పరిధికి మించి రూ.1000 కోట్ల ఆస్తులను మునిసిపల్ శాఖకు ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నించారు. వీఆర్‌సి స్కూల్ మున్సిపల్ పరిధిలోకి రాకముందే ఏప్రిల్ 20 తేదీన స్కూల్‌కు సంబంధించిన డోర్లు, కిటికీల కలపను వేలం వేయడానికి అనుమతి తీసుకున్నారన్నారు. 15 కోట్ల సీస్సార్ ఫండ్‌తో విఆర్ మున్సిపల్ స్కూల్‌ను అభివృద్ధి చేశామని చెప్పిన మంత్రి నారాయణ.. పిల్లల రవాణాకు సంబంధించి బస్సులు కొనుగోలు కోసం మున్సిపల్ శాఖ నుంచి ఐదు కోట్లు విడుదలకు అనుమతులు చేయించుకున్నారని, అలాగే స్నాక్స్ కోసం మరో ఐదు కోట్లు మంజూరు చేయించుకున్నారన్నారు. విఆర్ మున్సిపల్ పాఠశాలకు సొంత బస్సులు కొనుగోలు చేయకుండానే నారాయణ స్కూల్ బస్సులను అద్దె ప్రాతిపదికన బస్సుకు నెలకు 1,20,000 చెల్లించేలాగా ప్రజల సొమ్మును స్వలాభం కోసం వినియోగించుకుంటున్నారన్నారు. విఆర్ స్కూల్ పై టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017లో కోర్టుకు వెళితే.. కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు. వీఆర్‌సి కమిటీ ఎన్నికలు జరిగేంత వరకు జాయింట్ కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా వ్యవహరించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రత్యేక అధికారిగా వీఆర్‌సి విద్యాసంస్థల సంరక్షణను పరిరక్షించాల్సిన జాయింట్ కలెక్టర్ ఇలా వీఆర్‌సీ ఆస్తులను మున్సిపల్ శాఖకు ధారాదత్తం చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు.

వీఆర్ మున్సిపల్ స్కూల్లో స్టాఫ్ అవసరం అనుకున్న మంత్రి నారా యణ.. గతంలో ఎయిడెడ్ కింద వెనక్కి వెళ్లిన స్టాఫ్‌ను తిరిగి తెప్పించుకొని విఆర్సి స్కూల్‌ను ఎయిడెడ్‌లో కొనసాగించుకోవచ్చు కదా అన్నారు. వీఆర్ మున్సిపల్ స్కూల్ అనుమతులు కోసం రిక్వెస్ట్ పెట్టుకున్న మంత్రి నారాయణ.. వెంకటగిరి రాజాస్ మున్సిపల్ స్కూల్ అని కాకుండా కేవలం వీఆర్ మునిసిపల్ స్కూల్ అని పేర్కొనడం అత్యంత హేయమైన చర్య అన్నారు. వెంకటగిరి రాజా వారు కట్టించి ప్రభుత్వానికి దానమిచ్చిన విఆర్ స్కూల్ చరిత్రను కనుమరుగయ్యేలా చేయడమేనన్నారు. వీఆర్ మున్సిపల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి నోటు పుస్తకాలు, ఐఐటి మెటీరియల్స్ అందజేస్తున్నామని చెబుతున్న మంత్రి నారాయణ.. ఇది పబ్లిసిటీ కోసమే చేస్తున్నారన్నారు. నారాయణ అందజేస్తున్న మెటీరియల్స్ కానీ, నోటు పుస్తకాల్లో గానీ, అందులో నారాయణ ప్రకటనలు వేసుకొని పబ్లిసిటీ చేసుకుంటున్నారని మండిపడ్డారు. వీఆర్‌సికి సిఎస్ఆర్ ఫండ్ కింద 15 కోట్ల రూపాయలు ఇచ్చిన వారి పేరు కూడా ఎక్కడా లేదన్నారు. మంత్రి నారాయణ పిల్లలకు అందిస్తున్న పుస్తకాల్లో వారి విద్యాసంస్థల పేర్లు వివరాలు వేసుకోవడం సరికాదన్నారు. మంత్రి నారాయణ అందిస్తున్న పుస్తకాలపై వెంకటగిరి రాజా వారి చరిత్ర బొమ్మలు ముద్రించి ఇస్తే పిల్లలకు తాము చదువుతున్న విద్యాసంస్థల గొప్పతనం గురించి తెలుస్తుందన్నారు. మంత్రి నారాయణ అందిస్తున్న ఐఐటీ మెటీరియల్స్‌ను బోధించేందుకు వీఆర్ మునిసిపల్ స్కూల్లో తగిన టీచింగ్ సిబ్బంది ఉన్నారా..అ ని మంత్రి నారాయణ చెప్పాలన్నారు. 2017లో మంత్రి నారాయణ ఏర్పాటు చేసిన విఆర్ మున్సిపల్ జూనియర్ కళాశాల కూడా ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిందన్నారు. అందుకు అనుగుణంగా నెల్లూరు జెండా వీధిలో ఏర్పాటు చేసిన పిఎన్ఎం బాలికల మున్సిపల్ జూనియర్ కళాశాలకు అసలు అనుమతులే లేవన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా మున్సిపల్ జూనియర్ కళాశాలల్లో టీచింగ్ సిబ్బంది కొరత ఉంటే ఆప్కాస్ ద్వారా అధ్యాపకులను నియమించడం జరిగిందన్నారు. మంత్రి నారాయణ మంచి చేస్తే వైఎస్ఆర్సిపి అభినందిస్తుందని అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్ట ప్రకారం చేస్తామంటే చెల్లదన్నారు.

## పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు



*(మొదటి పేజీ తరువాయి)*

తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, పంచాయతీ కార్యదర్శి శిఖామణి, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా అమ్మా క్యాంటీన్లు నిర్వహించబడినట్లు గుర్తు చేశారు. తదుపరి యాదవ వీధి లోని గిరిజన కాలనీలో సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి వెళ్లి మౌలిక సదుపాయాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు అమృత తుల్యం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తల్లి పాలు బిడ్డకు అమృత తుల్యం అని వెల్ఫేర్ అసిస్టెంట్ అంకయ్య తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా బుధవారం జమ్మ లపాలెం మిక్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ అంకయ్య మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు అరగంటలోపే తల్లిపాలు తాగించాలని, ఆ పాలు బిడ్డకు తొలి టీకా లాంటివి అన్నారు.అందులో ఉండే ఇమ్యూనో గ్లోబిన్‌లు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంపొందిస్థాయన్నారు. బిడ్డను ఇన్ఫెక్షన్‌ల నుంచి కాపాడతాయని, బిడ్డ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం తల్లి పాలు బిడ్డకు 6నెలల పాటు తప్పని సరిగా ఇవ్వాలన్నారు. 6 నెలల తర్వాత తల్లి పాలతో పాటూ బిడ్డకు అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం వలన గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయని, తల్లి పాలు ఇచ్చే సమయంలో విడుదల అయ్యే ఆక్సిటోసిన్ హార్మోన్ అండాశయ సంకోసించటం లోనూ, ప్రసవానంతర రక్తస్రావాన్ని తగ్గిస్తుందని, డిప్రెషన్ బాధ నుంచి తొలగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కోటేశ్వరి, వెటర్నరీ ఎ.శరణ్య, కె.వి.కృష్ణారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ టి.ప్రసన్న, ఏఎన్ఎం అన్నల్, ఆశ వర్కర్ వెంకట రమణమ్మ, అంగన్వాడి టీచర్లు జె.మౌనిక, సుజాత, ఇంద్రాణి, స్రవంతి, గర్భి స్త్రీలు, పాల్గొన్నారు.

# సంయుక్త సేవా సంస్థకు సామాగ్రి వితరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం కాటన్ స్టోర్ వ్యాపారస్తులు అలా శ్రీహరి- లక్ష్మి వారి మనవడు చిరంజీవి అలా మేధాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా కావలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ఆలయంలో దేవుని సమక్షంలో సంయుక్త సేవా సంస్థకు పదివేల రూపాయల విలువ కలిగిన వస్తువులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి మేధాన్ష్ తల్లిదండ్రులు ఆల రాజశేఖర్- అమూల్య దంపతులు వారి కుటుంబ సభ్యులు, సంయుక్త సేవా సంస్థ సీనియర్ సభ్యులు ఎంబీఎన్ ప్రసాద్ రావు, పిఐ. జాఫర్ ఖాన్, వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. తమ మనమడి మొదటి పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయాలని మంచి ఉద్దేశంతో సంయుక్త సేవ సంస్థకు అందజేయడం జరిగిందని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ.. పుట్టినరోజు సందర్భంగా విద్యాసామాగ్రి అందజేసిన ఆలా శ్రీహరి- లక్ష్మీ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు బాబుకి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి బీజేపీ నేత మేకపాటికి ఆహ్వానం

**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఉదయగిరిలోనే శ్రీ రంగనాయకుల స్వామి వారి ఆలయం నందు జరిగే శ్రీ శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఉదయగిరి బీజేపీ నేత జిల్లా, కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడును ఆహ్వానించారని ఆయన తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. నెల్లూరు జిల్లావిశ్వ హిందూ పరిషత్ ఉదయగిరి ప్రఖండ శ్రీనివాస రావు ఈరోజు శ్రీనివాస కళ్యాణానికి రావాలంటూ ఆహ్వానం అందించడం జరిగిందని తెలియజేశారు. కావున ఈ దైవ కార్యక్రమంలో హిందూ బంధువులు పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం స్వీకరించి కరుణ కృప కటాక్షములు అందుకొని



తరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి ఆవులు రోశయ్య బిజెపి ఉదయగిరి ప్రధాన కార్యదర్శి కార్తీక్ దుత్తలూరు మోడల్ స్కూల్ చైర్మన్ సింగవరపు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# సీడీపీవో బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోగా బుధవారం వై.పుణ్యవతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్చార్జి సీడీపీవోగా పని చేస్తున్న సునీతను ఉన్నతాధికారులు నెల్లూరు ప్రాజెక్టు ఐ కార్యాలయానికి బదిలీ చేయగా ఎన్టీఆర్ జిల్లా ముప్వ ప్రాజెక్టు కార్యాలయ పరిధిలో సూపర్వైజర్గా పని చేస్తున్న ఆమెను పదోన్నతిపై ఉదయగిరి సీడీపీవోగా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరి సహకారంతో ప్రాజెక్టుకు మంచిపేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రానికి విద్యాసామాగ్రి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ గిరిజన కాలనీ అంగన్వాడి కేంద్రం నందు చిన్నారులకు అవసరమైన విద్యా సామాగ్రిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్ సొంత నిధులు వెచ్చించి ఈ సామాగ్రిని సమకూర్చగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. గిరిజన విద్యార్థులకు సాయం చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు గిరిజనులకు సాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా ఉద్యమ సంస్థకు 28 ఏళ్లు

▸ లోక్‌సత్తా నేత ఎం.మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో మార్పు కోసం ప్రజలే ప్రభువులంటూ ఏర్పడిన లోక్సత్తా ఉద్యమ సంస్థకు 28 ఏళ్లు అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ వ్యవస్థాపక సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారిగా పనిచేసి ప్రజల చేత మనల్ని పొందిన డాక్టర్ నాగభైరవ జయప్రకాష్ నారాయణ ఐఏఎస్‌కు వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి లోక్‌సత్తా ఉద్యమ సంస్థను 1997 ఆగస్టులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. డాక్టర్ జయప్రకాష్ నారాయణ సమాజంలో మార్పు రావాలని చట్టసభల్లోకి నేరగాళ్లు అక్రమార్జన పరులును నివారించాలి అని కోరారు. మేధావులను, ప్రజా స్వామిక వాధులును, సేవాసత్పురులను, చట్టసభల్లోకి పంపాలని తెలిపారు ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలు చేస్తూ నిరంతరం పరిపాలనలో పారదర్శకత ఏర్పడాలని అవినీతి నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించే వ్యవస్థలు రావాలని కోరుకున్నారు. అలాగే ఎన్నికల విధానంలో మార్పులు సిటిజన్ ఏర్పాటు సమాచార హక్కు చట్టం నిరంతరం కేంద్ర ప్రభుత్వంపై పోరాడి సాధించడంలో వారి కృషి ఎనలేనిది అని తెలిపారు. లోక్సత్తా ప్రజలే ప్రభువులని నిజాయితీపరులు సమర్థులు సచీలలను చట్టసభల్లోకి రావాలని నిరంతరం ప్రజలను మేల్కొల్పుతున్న లోక్‌సత్తా ఉద్యమ సంస్థ అని ఆయన తెలిపారు.

## ముత్తుకూరు పంచాయతీలో కొనసాగుతున్న ఆడిట్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీలో బుధవారం జిల్లా ఆడిట్ అధికారుల బృందం రికార్డులు పరిశీలించింది. సహాయ ఆడిట్ అధికారులు శివరాజు, మనోజతోపాటు మరి కొంతమంది అధికారులు క్షేత్రస్థాయిలో రికార్డులు సరి చూసినారు. 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం నందు జరిగిన అవకతలపై ఈ ప్రక్రియ నిర్వహించారు. జమ, ఖర్చుల గురించి సమగ్రంగా రికార్డులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం అధికారులు మాట్లాడారు. ఈనెల చివరి నాటికి పరిశీలన పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. రికార్డులో ఉన్న అంశాలు అర్థం కాకపోతే మరికొద్ది రోజులు కొనసాగుతుందని తెలియజేశారు. విస్తరణ అధికారి హేమంత్, పంచాయతీ కార్యదర్శి శిఖామణి, సిబ్బంది సహకారం అందించారు.

# సీఐ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సిబ్బంది స్పెషల్ డ్రైవ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు జిల్లాలో మోటర్ వాహనాల దొంగతనాలు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు ప్రయాణం అలాగే రాత్రిసమయంలో గంజాయి అక్రమ రవాణాపై ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు గత రాత్రి వన్ టౌన్ సీఐ ఫిరోజ్ ఆధ్వర్యంలో టూ టౌన్ ఎస్సీలు కానిస్టేబుళ్లతో కలిసి స్థానిక ఉదయగిరి బ్రిడ్జి కూడలిలో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, కారులో గంజాయి అక్రమ రవాణాపై పోలీస్ ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ.. కావలి పట్టణంలోనే ప్రజలు, యువత, ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను హెల్మెట్ ధరించుకొని ప్రయాణం చేయాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, యువత మాదకద్రవ్యాల మత్తులో మునిగిపోయి వారి జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, కొంత అబ్జర్వేషన్‌లో ఉంచాలని, ఎక్కువ యువత ఈ చెడు ప్రభావాలకు గురికాకుండా, ప్రతి విద్యార్థి చదువు కొని మంచి భవిష్యత్తును అధిరోహించాలని చదువు ఒకటే ప్రపంచంలో ఉన్నత స్థితికి తీసుకు వెళుతుందని, ప్రజలు, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, అలాగే చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఎక్కడైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్న, ఓపెన్ డ్రింక్ నిర్వహిస్తున్న, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బిడ్డకి తల్లి పాలు శ్రేష్టకరం : హెూమియోపతి వైద్యులు కరుణాకర్



**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆగష్టు మొదటి వారన్ని తల్లిపాలవారోత్సవాల కాలముగ సెలబ్రెట్ చేసుకుంటున్న సందర్భాన్ని పురష్కరించుకుని డాక్టర్ వి.కరుణాకర్ మేజర్‌న్యూకి ఈ సందర్భంగా తెలిపారు. బిడ్డకు తల్లిపాలు ఏంతో శ్రేష్ఠకరం కాని దురదృష్టకరం ఏమిటంటే చాల మంది తల్లులకు పాలు ఇవ్వాలని ఉన్న సరిగా ఉత్పత్తి కాక కోందరు, సరిగా బిడ్డకు పట్టించలేక మరికోందరు, అవగాహన లేక అపోహలతో మరికోందరు ఇలా ఇబ్బంది పడుతున్నారు. దాని వల్ల బిడ్డ ఆరోగ్యమే కాదు తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అందుకనే ఈ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లి బాద్యతను గుర్తుచేసెందుకే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. డబ్ల్యుహెచ్ఓ ప్రకారం దేశంలో 37శాతం పిల్లలు తమ తల్లి పాలను తాగుతు ఆనందిస్తున్నారు. తల్లిపాలలో బిడ్డకు సరిపడ పోషకాలు అనగా ప్రోటీన్ కోవ్వు, ఖనిజలవణాలు విటమిన్, నీరు పిండిపదార్ధాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి బిడ్డ పోషణని, రోగనిరోధక శక్తికి ఉపయోగపడతాయి. చాలమంది తల్లులు పాలు ఇస్తె తమ యొక్క శరీర సౌందర్యము తగ్గిపోతుందని అపోహలతో ఉన్నారు. ఇది తప్పు బిడ్డకు పాలిస్తె రోగాలు రాకుండా సౌందర్యం కూడా పెరుగుతుంది. ప్రతి 3 గంటలకోక సారి బిడ్డకు పాలు ఇవ్వవలెను పాలిచ్చె విధానాలను కూడ తల్లి తెలుసుకోన వలెను లేదంటె బిడ్డకు శ్వాస ఇబ్బందులు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలు కలిగె అవకాశాలున్నాయన్నారు. ఇంకా తల్లి పాల్లి వ్వడం వల్ల తల్లికి బిడ్డకు మద్య ప్రేమానురాగాలు పెరుగుతాయన్నారు. తల్లిలో సరైన మోతాదులో పాల ఉత్పత్తి జరగనపుడు కంగారుపడవల్సిన అవసరం లేదన్నారు. పౌష్టికాహరం మునగాకు చికెన్, మటన్, తాజా కూరగాయలు పండ్లు బాగాతీసుకోవాలన్నారు. అప్పటికి పడకపోతె హెూమియోపతిలో ఏవిదమైన దుష్ఫలితాలు లేకుండా తల్లిలో పాలు ఉత్పత్తి పెంచె మందులు చాలా ఉన్నాయన్నారు. అందులో ముఖ్యమైనవి ఆముదం నుండి తాయారుచేసిన రిసినస్ అనే మందు ఇంగువనుండి తయారు చేసిన అసఫొటిడా చాలబాగ పని చేస్తాయన్నారు. ఇంకా పల్సటిల్లా లాక్‌కాన్ వంటిమందులు చాలనె ఉన్నాయన్నారు. హెూమియోపతిలో ఇలాంటి మందులు ఉన్నాయని చాలమంది ప్రజలకు తెలియదు. తెలియజేసే ప్రయత్నం చెస్తున్నట్టు వివరించారు. ఫీడింగ్ వల్ల వచ్చె నీరసం మానసిక శారీరక సమస్యలకు హెూమియోపతిలో మంచి మందులు ఉన్నాయి అలానె పాల ఉత్పత్తి ఏక్కువైనపుడు గడ్డలు కట్టినపుడు కూడ వాటిని సరిచేసెమందులు ఉన్నాయని తల్లిపాల రుచి మారిన బిడ్డ సరిగా తీసుకోలేక పోయినా వాటిని సరిచెసె మందులు హెూమియోపతిలో ఉన్నాయని ప్రజలందరు తెలుసుకోనెలా కార్యక్రమాలు చెపడుతున్నామని డాక్టర్ కరుణాకర్ తెలియజేశారు.

# అంగన్‌వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తుకు ఆహ్వానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఐసీడీఎస్ ప్రాజెక్టు నెల్లూరు సీడీపీఓ అరుణ కుమారి వివరాలు తెలియజేస్తూ.. ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న 25 అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అదేవిధంగా అర్హత కలిగిన అభ్యర్ధులు ఈనెల 5వ తేదీ నుండి 26వ తేదీ సాయంత్రం లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే అర్హత కలిగిన అభ్యర్ధులు సీడీపీఓ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నెల్లూరు కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

**ఖాళీల వివరాలు :** రూరల్ పరిధిలో గుడిపల్లిపాడు-2, అల్లిపురం-బీసీ, అల్లిపురం-2, అల్లిపురం-1, మేకలవారితోట, వావిలేటిపాడు-ఎస్సీ, సౌత్ మోపూరు-3, సౌత్ మోపూరు-బీసీ, ఎర్రకట్ట-హెచ్‌డబ్ల్యూ, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్-1, రామ్ నగర్-1, జనశక్తినగర్, కొండాయపాలెం-1, నక్కలగుంట, నేతాజీనగర్-3, అంబేద్కర్ నగర్-3, ఉయ్యాల కాలువ కట్ట-1, ఇరగాలమ్మ సంగం-1 నెల్లూరు అర్బన్ పరిధిలో శ్రీనివాసపురం, ఇస్కడొంక, తడికల బజారు-1, కపాటిపాలెం-2, రాయపు హరిజన వాడ-1, సరస్వతి నగర్, ఎద్దేలరేవుసంగం-1 మొత్తం 25 అంగన్ వాడి సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు.

# స్కాన్ సెంటర్లు తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో ఉన్నటువంటి అపోలో, మెడికవర్ హాస్పిటల్స్‌లో ఉన్న స్కాన్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారి ఎస్.కె ఖాదర్ వలీ బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా డాక్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ.. స్క్రీన్ చేసిన ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ వివరాలు పిసిపిఎన్ డిపి యాక్ట్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని పిసిపి ఎన్ డిటి యాక్ట్ నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ యాక్ట్‌కు సంబంధించిన అన్ని రికార్డ్సను వెరిఫై చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా అపోలో, మెడికవర్ హాస్పిటల్‌లో ఉన్న పలమనాల జిస్టులు, గైనకాలజిస్ట్ మరియు జనరల్ మెడిసిన్ విభాగాల హెచ్వోడీలతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ గురించి, ప్రజెంట్ టిబి ఎగ్జామినేషన్స్ టిబి నోటిఫికేషన్స్ గురించి, ఇంటెన్సిఫైడ్ టీవీ క్యాంపెయిన్‌లో భాగంగా వలనబుల్ గ్రూప్ మొత్తాన్ని 100శాతం స్క్రీన్ చేయాలని కొనియాడారు. పై కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టిబి నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కావలి సబ్ జైల్లో ఉచిత వైద్య శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి సబ్ జైల్లో బుధవారం స్కాలర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిహెచ్ రవికాంత్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటి మంచి ప్రవర్తనతో నడుచుకుని సమాజంలో జనజీవన స్రవంతిలో, కలిసి గౌరవంగా జీవించాలని అలాగే సమాజంలో ప్రస్తుతం ఎంత ఆరోగ్యంగా ఉంటారో అంత ధనవంతులని వారు తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక తప్పు చేస్తారని, ఆ తప్పు వలన మీరు ఈరోజు ఇక్కడికి రావాల్సి వచ్చిందని ఇక్కడ సబ్ జైల్లో పరివర్తన చెంది బయటకు వెళితే సమాజంలో గౌరవ జీవించాలని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ లీగల్ ఎయిట్ నెంబర్ ఐ.సాయిప్రసాద్, అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పి.ఎల్. సిహెచ్ అశోక్, జైల్ సూపర్నెంట్ చిన్న సుబ్బయ్య, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగరం సహకార బ్యాంకు డైరెక్టర్లు ఖరారు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సహకార సంఘం సొసైటీ డైరెక్టర్లు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఖరారు చేశారు. సహకార సంఘం సొసైటీ డైరెక్టర్లుగా మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, దొమ్మరాజు సుబ్బరాయుడు, నీలం అంజయ్య పేర్లను ఖరారు చేశారు. మెట్టుకూరు ధనుంజయ రెడ్డి నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# టీపీఆర్ఓగా వాసు బాబు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ టిపిఆర్ఓగా ఎన్.వాసుబాబును రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న వాసు బాబును మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీ చేశారు.

## వ్యాధి నిరోధకటేకాలపై అవగాహన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రెండు రోజులపాటు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుజాత పాల్గొన్నారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఎ.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి శిక్షణ నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్, గురించి,సర్వ లైన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక స్టిఫీ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.అమరేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# బృహత్తర త్రాగునీటి పథకానికి మహత్తర పురోగతి

## త్వరలో పనులు ప్రారంభం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గతంలో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి సాధించిన బృహత్తర త్రాగునీటి పథకానికి ఆనం చొరవతో మరింతగా పురోగతి రానుంది. త్వరలో అమృతధార2 ద్వారా 9.2కోట్ల రూపాయలు నిధులతో పనులు ప్రారంభం కానున్నాయి. ఆత్మకూరు పట్టణంలో దశాబ్దాల తరబడి వారానికి ఒకరోజే త్రాగునీరు అందించే పరిస్థితి ఉండేది. 2012లో అప్పటి ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిస్థితిని గమనించి ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించారు. అనంతరం రామనారాయణరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థికశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి దాదాపు 2500 కోట్ల రూపాయలతో అనేక హాస్పిటల్స్, విద్యాసంస్థలు, సాంకేతిక విద్యాసంస్థలు, రోడ్లు, భవనాలు, వంతెనలు తదితర అభివృద్ధి కార్యక్ర మాలకు నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో ఆత్మకూరులో శాశ్వత తాగునీటిని అందించే లక్ష్యంగా రామనారాయణరెడ్డి 65.70కోట్ల రూపా యలతో అతిపెద్ద త్రాగునీటిపథకాన్ని మంజూరు చేయించారు. ఆత్మకూరులో పెద్ద వాటర్‌ప్లాంటు నిర్మించేలా, సోమశిలలో ప్రాజెక్టువద్ద నుండి ఆత్మకూరులో ప్లాంటుకు తాగునీరు చేరేలా 2103లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఎన్.రఘువీరారెడ్డి, పితాని సత్యనారాయణ, మానుగుంట మహీధర్‌రెడ్డిలు శంఖుస్థాపనగావించారు. పనులు పూర్త య్యాక 2016లో అప్పటి మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్నాధరెడ్డిలు ప్రారంభించారు. ప్రతి నిత్యం సోమశిల ప్రాజెక్టునుండి 50లక్షల లీటర్ల నీరు ఆత్మకూరు ప్లాంటుకు చేరుతుంది. ఇక్కడ వివిద సాంకేతిక విధానాలతో ఆలమ్, క్లోరిన్‌లు కలిపి ఆనీటిని శుద్ధిచేస్తారు. అనంతరం ఆ నీటిని మున్సిపల్ పరిధిలోని 11 ఓవర్‌హెడ్ ట్యాంకులకు పంపుతారు. ఆ ట్యాంకుల నుండి కొళాయిల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరాచేస్తుంటారు. కాగా 9నెలల క్రితం ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరులో ప్రజలకు రెండురోజులకు ఒకదపానే తాగునీటిని సరఫరాచేస్తున్నారని గమనించారు. వెంటనే అధికారులతో సమీక్ష జరిపి ప్రతిరోజూ అందరికీ సమృద్ధిగా తాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాంతోపాటు మంత్రి ఆనం ఇక్కడ తాగునీటి పరిస్థితిని మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లగా అమృతద్వారా 9.2కోట్ల రూపాయల మంజూరుకు హామీ ఇచ్చారు. త్వరలోనే ఈపనులకు శ్రీకారం చుట్టాలని మంత్రి రామ నారాయణరెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఈ 9.2కోట్లనిధులతో ఇక్కడున్న బృహత్తర తాగునీటిపథకం మరింతగా స్తాయిపెంచుకొని మున్సిపల్ పరిధిలోని అందరికీ ప్రతినిత్యం సమృద్ధిగా తాగునీరు అందగలదని, ఆనం అంటేనే అభివృద్ధి కదా అని సర్వత్రా వ్యాఖ్యానిస్తూ సంబరపడుతున్నారు.

# రూరల్ మండలంలో 1500 కిచెన్ గార్డెన్ కిట్స్ పంపిణీ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు కిచెన్ గార్డెన్ కిట్స్ ఒక్కొక్కరికి 66 ప్యాకెట్లు చొప్పున 23 మందికి ఇవ్వడం జరిగింది. ఇవి విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ద్వారా ఆయా గ్రామాలలో స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఒక్కొక్క ప్యాకెట్ ఖరీదు 60 రూపాయలు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా మండలం మొత్తం దాదాపు 1500 కిచెన్ గార్డెన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సి.హెచ్ రోస్ మేరీ, సీసీలు నజీర్, వెంకటరత్నం, రమణయ్య, మంజుల, అకౌంటెంట్ జ్యోతి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో జనాజాడోలీ మోసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 10వ వార్డు కసాయివీధికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అంతిమ యాత్రలో జనాజాడోరీ మోశారు. కసాయి వీధిలోని మసీదు వద్ద నుండి వైకుంఠపురంలోని స్మశానం వరకు వెంట వెళ్లి చివరి ఘట్టం పూర్తి అయ్యేవరకు ఉండి గులాం రసూల్ పై తనకున్న ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పిన వ్యక్తి రసూల్ అని, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో తల్లిపాలవారోత్సవాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాలవారోత్సవాల అవగాహనా కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ డి.శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పౌష్టికామఌ ప్రదర్శన ఏర్పాటుచేయగా శ్రీదేవి పరిశీలించారు. గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో తల్లిపాల విశిష్టతను అందరికి వివరించేలా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమం వారే నిర్వహించి ప్రోత్సహించారు. తల్లిపాల వలన ప్రయోజనాలను శ్రీదేవి అందరికీ తెలియజేసి అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డలకు అత్యంత ప్రయోజనకరమని, బిడ్డలకు రోగనిరోధకశక్తి పెరుగుతుందని, తల్లీ, బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సమకూరే పౌష్టికాహారాన్ని, తమకు అందుబాటులో లభించే పోషక విలువల ఆహారాన్ని గర్భిణీలు తీసుకుంటే సమృద్ధిగా పాలు లభిస్తాయని, ఆపాలను బిడ్డలకు ఇవ్వాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, అపోహలకు అవకాశమివ్వరాదని శ్రీదేవి సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్య కర్తలు కేశవరత్నమ్మ, రాములమ్మ, నాగేశ్వరమ్మ, శారదావిజయ కుమారి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గూడు కల్పించాలని గిరిజనుల ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బండగానిపల్లి పంచాయతీ కొత్తపల్లి ఎస్టీ కాలనీలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో గూడు కల్పించాలని గిరిజనులు ఆందోళన చేపట్టారు. ఈ సంరద్భంగా సీపీఎం జిల్లా నాయక లు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గిరిజనుల తలరాతలు మారడంలేదన్నారు. ఏళ్ల తరబడి ఇంటి నివేశన స్థలాలు, పక్కాగృహాలకు నోచుకోక రోడ్డు మార్జిన్లో గిరిజనులు పూరిగుడెసల్లో దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు దాటిని గిరిజనుల బతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వారికి ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసి పక్కాగృహాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, పలువురు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ : ఆర్డీఓ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉయగిరి పాత సబ్ ట్రెజరీ కార్యాలయ ఆవ రణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను బుధవారం ఆత్మకూరు ఆర్డీవో బీ.పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల విని యోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన ఉత్పత్తులకు ప్రస్తుతం మంచి ఆదరణ ఉందన్నారు. అనంతరం ఉత్ప త్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రామ్మోహన్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమార్, డివిజన్ మాస్టర్ ట్రైనర్ కె.రామ్మో హన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటసాగు రైతులంతా తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ పేర్కొ న్నారు. మండలంలోని నేలటూరులో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాగులో ఉన్న పంటలను పరిశీలించి అనంతరం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ పథకం నగదు పడని రైతులు ఆధార్కార్డు. పొలం పాసుపుస్తకాల జెరాక్స్ కాఫీలతో రైతుసేవా కేంద్రాలను సంప్రదరించాల న్నారు. అలాగే పొలానికి ఆధార్ లింకు లేని రైతులు తహసీల్దారు కార్యాలయాన్ని సంప్రదించి లింకు చేయించుకుంటే నగదు జమవుతుం న్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో వీఏఏ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ డైరెక్టర్ మృతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాకలకొండ గ్రామ నివాసి ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ వింజమూరు సొసైటీ డైరెక్టర్ పైడిమల్ల మాలకొండయ్య (70) అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు అంకెనపల్లి నరసింహారెడ్డిలు ఆయన స్వగృహానికి వెళ్లి భౌతిక దేహాన్ని దర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతునికి ఒక్కమారుడు కుమార్తె ఉన్నారు.

## బయోమెట్రిక్ హాజరును తనిఖీ : ఎంపీడీఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పాతదేరాయిపల్లి గ్రామంలోని సచివాలయాన్ని బుధవారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శి కుటుంబాలను సంప్రదించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణానికి సర్వంసిద్ధం : ఆర్టీసీ ఆర్ఎం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా సర్వంసిద్ధం చేస్తున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ షేక్ షమీమ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోను సందర్శించారు. డిపోలోని అన్నివిభాగాలను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గురువారం నాటికి రీజియన్ పరిధిలోని ఏడు డిపోల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుత ఉందన్నారు. అందులో భాగంగా బస్సుల కండిషన్లు, ప్రధాన డోర్లు, ఎమర్జెన్సీ డోర్లు పుట్పాత్లపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. సక్రమంగా లేని వాటిని మరమ్మత్తులు చేపట్టడం. జరుగుతుందన్నారు. బస్సులకు పెయింటింగ్ చేసి ప్రయాణికులు ఆకర్షించేలా తీర్చిదిద్దుతామన్నారు. బస్సెక్కే మహిళల పట్ల డ్రైవర్, కండక్టర్ ఏలా నడుచుకోవాలి. జీరో పేమెంట్ టిక్కెట్ ఇవ్వడం తదితర అంశాలను సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళా ప్రయాణికులు ఏలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుని బస్సులను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. డ్రైవర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని ఆన్కాల్ డ్రైవర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. జిల్లా 24 కొత్త బస్సులు మంజూరు కాగా ఉదయగిరి డిపోకు 7 బస్సులు కేటాయించామన్నారు. అనంతరం బస్సుల మరమ్మత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ నాగభూషణం, సిబ్బంది, కార్మికులు తదితర లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి : సీడీపీఓ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల, పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ పి.సునీలత, తెలిపారు. మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 2, అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి సహాయకుల 4, పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. మండలంలోని అంగన్వాడి కార్యకర్తల పోస్టుల వివరాలు, పందిపాడు, ఓసి 1, కాకర్లపాడు, పోస్ట్ 1,ను దివ్యాంగులకు, కేటాయించడం జరిగిందన్నారు. అలాగే అంగన్వాడి సహాయకుల కేటగిరి ఖాళీ వివరాలు, అనుమసముద్రం సెక్టర్ 1,లో బిసిఏ, హసనాపురం, బిసిబి, అక్బరాబాద్, బీసీబి, శ్రీకొలను సెక్టర్ 2లో ఎస్సీ, అంగన్వాడి సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు 5వ తేదీ నుండి 26,వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ ఉద్యోగాలకు అర్హతలు పదవ తరగతి పాస్ అయి ఉండవలెను 25 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారే ఉండాలి స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలి అవివాహితలు అనర్హులు గా తెలిపారు. రోస్టర్ విధానంలో ఉన్న వర్గాల వారు మాత్రమే ఖాళీ పోస్టులకు అర్హులని తెలిపారు. ఈ కేటగిరీలో పదవ తరగతి పాస్ అయిన వారు ఎవరూ లేనిచో. 8వ తరగతి పాస్ కూడా పరిగణలోకి తీసుకోబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 26వ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# సమస్యల పరిష్కారానికే ప్రత్యేక గ్రీవెన్స్ డే : ఆర్డీవో



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు. ఆర్డీవో బీపావని పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అర్జీలు సమర్పించేందుకు బారులు తీరారు. వివిధ సమస్యలపై 76 అర్జీలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల అందజేసిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి 16 డెత్ కేసులు గుర్తించామన్నారు. వాటిని క్షేత్రస్థాయి పరిశీలన చేసి వారి కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారి పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి వారికి పథకం లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. 125 మంది రైతులకు సంబంధించి ఆధార్ నమోదులో తప్పిదాలు చోటుచేసుకొన్నాయని, 15 రోజుల్లోపు వాటన్నింటని సరి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎల్.రామ్మోహన్, ఎంపీడీవో అప్పాజీ, సీఐ వెంకటరావు రేంజ్ అధికారి ఓఎస్ కుమారరాజా, ఇరిగేషన్, హౌసింగ్ డీఈలు చంద్రమౌళి, పీరాన్, సబ్ రిజిస్ట్రార్ మెల్కీరోషన్, డిటి షాజియా, రీ సర్వే డీటీ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన ఎంఈవోకు సన్మానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల ఇన్చార్జి ఎంఈవో-1 పని చేస్తూ సీతారామపురం మండల రెగ్యులర్ ఎంఈవోగా బదిలీ అయిన షేక్ మస్తాన్వలిని స్థానిక మండల విద్యావనరుల కేంద్రం బుధవారం ఎంఈవోలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మసా నవలి ఐదేళ్లుగా మండలంలో విధులు నిర్వహించి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని బుధవారం శ్రీనివాస క్లినిక్, డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమశిల గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ ప్రారంభించారు. స్మార్ట్ విజన్ సిబ్బంది వందమందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ కొరకు 20 మందిని ఎంపిక చేయగా పదిమంది ఆపరేషన్ కు స్మార్ట్ విజన్ హాస్పిటల్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామ సర్పంచ్ చలం శెట్టి పెంచలయ్య, గువ్వల పెంచలయ్య,పార్థసారథి నాయుడు, జంజం నారాయణ, సోమశిల గ్రామ ఎస్సీ సెల్ నాయకులు ఉదయగిరి శ్రీకాంత్, 68వ బూత్ లెవెల్ ఏజెంట్ పవన్ కళ్యాణ్, వాలంటరీలు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు చీర, సారె పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జీఎంకే ట్రస్టు అధినేత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి తన ప్రతినిధులచే గర్భవతులకు చీర, సారె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ యాక్టివ్ సూపర్వైజర్ మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు బిడ్డకు వ సుర్రుపాలు తాపిస్తే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందన్నారు. కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 12 మంది గర్భవతులకు సీమంతాలు నిర్వహించి చీర, గాజులు, పూలు, పసుపుకుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి, చాంద్ బేగం. సౌజన్య, మమత, నాగరత్నమ్మ, ఏఎన్ఎం సావిత్రి, ట్రస్టు ప్రతినిధులు వెంకటేశ్వర్లు, పాముల రాజా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలకు టీకా తో సమానం : సీడీపీఓ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు టీకాతో సమానమని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. అనంతసాగరం మండలం పాతాళపల్లి, మంచాలపల్లి, మంగుపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. తల్లిపాలు వారోత్సవాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలకు పాలిచ్చేటప్పుడు తల్లులు పరిశుభ్రత పాటించాలని సిడిపిఓ పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూ పరిశోధకురాలికి డాక్టరేట్ పురస్కారం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థిని ఎం. ఎడెలిన జయ హర్షకు డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఆమె నెల్లూరు నగరంలోని ఓల్డ్ మిలిటరీ కాలనీకి చెందినవారు. ఎడెలిన్ వీఎస్‌యూ బయోటెక్నాలజీ విభాగంలో మార్ఫోమెట్రిక్ అండ్ మాలిక్యులర్ స్టడీస్ ఆఫ్ సెలెక్టెడ్ లుట్జానిడ్స్ కలెక్టెడ్ ఫ్రం ది ఈస్ట్ కోస్ట్ బెల్ట్ ఆఫ్ ఇండియా అనే అంశంపై సమగ్ర పరిశోధన చేపట్టారు. ఈ పరిశోధనకు డాక్టర్ కేవీఎల్ శ్రీకన్యరావు మార్గదర్శకత్వం వహించారు. లుట్జానిడ్స్ అనే సముద్ర జీవ జాతిపై శారీరక నిర్మాణ విశ్లేషణ (మార్ఫియోమెట్రిక్), అణు స్థాయిలో (మొలెక్యూలర్) అధ్యయనం చేయడం ద్వారా విలువైన శాస్త్రీయ సమాచారాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా



వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సీహెచ్.విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మధుమతి తదితరులు ఎడెలిన్ జయ హర్షను ప్రత్యేకంగా అభినందించారు.

# రేపటి నుంచి పొదలకూరులో గంగమ్మ తల్లి కొలుపు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శివాలయం వీధిలో వెలసి, భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ, మహిమాన్వితమైన

## 8 నుంచి నుంచి 10వ తేది వరకు నిర్వహణ

గ్రామ శక్తిగా పూజలందుకుంటున్న శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవం 8వ తేది శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు యాదవ సోదరులు బుధవారం తెలిపారు. 8వ తేది శుక్రవారం ఉదయం 7:30 గంటలకు కుంకుమపూజ, పుణ్యాహవచనం, అభిషేకం, సహస్రనామార్చన, మధ్యాహ్నం 2:00 గంటలకు లకు ఆచారం తెలియజేయుట, సాయంత్రం 3 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 9తేది శనివారం ఉదయం 8:00 గంటలకు అమ్మవారికి పూజా కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు పోతురాజు ముగ్గుకి దిష్టి తీర్పు రాత్రి 7:00లకు అమ్మవారి గ్రామోత్సవం రంగురంగుల విద్యుదీపాలంకర ణలతో, తప్పెట్ల చప్పుళ్లతో, కొమ్ముల వాళ్ళ వాయిద్యాలతో, బాణా సంచా వెలుగులలో యాదవ రాజుల వీర తాళ్ళ అడుగులతో గంగమ్మతల్లి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతం గా జరుగుతుందన్నారు. 10వ తేది ఉదయం 7:00 గంటలకు అమ్మవారి పూజా కార్యక్ర మాలు, ఉదయం 11:00 గంటలకు అమ్మవారికి ముగ్గు దిష్టి తీర్పు, మధ్యాహ్నం 2:00 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం 2:30 గంటలకు గ్రామ పొంగళ్ళు నిర్వహిస్తారన్నారు. కావున ఈ మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్న గంగమ్మతల్లి కొలుపు మహోరీత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ట్రేడ్ లైసెన్సు తీసుకునేలా చర్యలు తీసుకోండి : ఆరోగ్య శాఖాధికారి కనకాద్రి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు నూతన వ్యాపారాలను గుర్తించి వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా, క్రమం తప్పకుండా లైసెన్సులను రెన్యువల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను క్రమం తప్పకుండా చేపడుతూ, 24 గంటల లోపునే గార్బేజిల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేసేలా సిబ్బందిని పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం



ఎస్ఈ రామ్ మోహన్ రావు, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 45వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజన్‌న్యూస్ :** పట్టణంలోని రంకురోడ్లో అరుణోదయ మార్కెట్ ప్రారంభమై ఈరోజుకి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కడ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు మొదటిగా దేవుని చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావలి పట్టణం వస్త్ర వ్యాపారస్తులు తమ వ్యాపారాలు నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగి ఉంటారని కాబట్టి వ్యాపారస్తులు వృద్ధులు ఉన్నత మెట్లు ఎక్కుతున్నారని వీరి వ్యాపారం అభివృద్ధి ఇంకా విస్తరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, తిరువీధి, సత్యం, అలాగే ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# సౌత్ జోన్ అథ్లెటిక్స్‌కు నరసాపురం విద్యార్థినీలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఈనెల 3వ తేదిన నెల్లూరు లోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ యందు ఇందుకూరుపేట మండలం, నరసాపురంలోని ఎంవిఆర్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుమారి ఇ.ప్రసన్న 7వ తరగతి విద్యార్థిని 60 మీటర్స్, లాంగ్ జంప్, 600 మీటర్స్‌లో, పి.జ్యోతి 10 వ తరగతి విద్యార్థిని లాంగ్ జంప్, 600 మీటర్స్‌లో విజయం సాధించి ఈనెల 9, 10, 11వ తేదీలలో బాపట్ల జరుగు సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో నెల్లూరు జిల్లా తరుపున పాల్గొననున్నారు. వీరికి బుధవారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగేశ్వరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది అభినందన సభను ఏర్పాటు చేసి విజయం సాధించిన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్‌ను అభినందించి సౌత్ జోన్ పోటీలలో కూడా విజయం సాదించాలని అశ్విర్వదించారు. పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పెరుమాళ్లపాడులో తల్లిపాలు వారోత్సవాలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని పెరుమాళ్లపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సుభాషిని మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లి తన బిడ్డకు ముర్రుపాలు తాపాలని అలా తాపినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తల్లులకు వివరించారు. పుట్టిన బిడ్డలకు డబ్బా పాలు తాపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు పిల్లలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.